సాక్షి ప్రకాశం

సోమవారం | 3 | ఏప్రిల్ | 2023



రుణమాఫీ సీఎం జగన్‌కే సాధ్యం

పేదలు, డ్వాక్రా మహిళలు, రైతుల రుణమాఫీ చేయడం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమని ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. - 8లో..



ప్రతి ఇంట్లో సంక్షేమ కాంతులు

సీఎం వైఎస్ జగన్ చేపట్టిన సంక్షేమ పథకాలతో ప్రతి ఇంట్లో సంక్షేమ కాంతులు విరజిల్లుతున్నాయని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. - 8లో..

గరిష్టం/కనిష్టం
34 /26

వాతావరణం

ఆకాశం మేఘావృతమై ఉంటుంది. చల్లని గాలులు వీస్తాయి. వర్షం కురిసే అవకాశం ఉంది.

రంజాన్ వేళలు

ఇఫ్తార్ : సా॥ 06:28 ని॥ సోమవారం

సహర్ : ఉ॥ 04:42 ని॥ మంగళవారం

న్యూస్‌రీల్

రాష్ట్రస్థాయి పోటీల్లో పీవీఆర్ విద్యార్థినుల ప్రతిభ



మెడల్స్ సాధించిన విద్యార్థినులతో పీవీఆర్ బాలికోన్నత పాఠశాల హెచ్‌ఎం బంకా లక్ష్మీప్రసన్న

ఒంగోలు: రాష్ట్ర స్థాయి కర్లింగ్ పోటీల్లో స్థానిక పీవీఆర్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు 28 మంది మెడల్స్ కైవసం చేసుకున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బంకా లక్ష్మీ ప్రసన్న, వ్యాయామ ఉపాధ్యాయురాలు డి.జ్యోత్స్నాదేవి తెలిపారు. ఆదివారం పాఠశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మార్చి 30,31 తేదీలలో నెల్లూరులోని ఎల్ఎల్ఎఫ్ పాఠశాలలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఈ మెడల్స్ కైవసం చేసుకున్నారన్నారు. గోల్డ్ 4, సిల్వర్ 20, బ్రాంజ్ 4 మెడల్స్ లభించడం ఆనందంగా ఉందని, తదుపరి పోటీలలో కూడా రాణించి ఉన్నత స్థానానికి చేరుకోవాలని విద్యార్థినులను అభినందించారు.

8న రాష్ట్ర స్థాయి ఎడ్ల బండలాగుడు పందేలు

రాచర్ల: మండలంలోని జేపీ చెరువు గ్రామ సమీపంలోని నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన నెమలిగుండ్ల రంగనాయకస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ నెల 8వ తేదీ శనివారం రాష్ట్రస్థాయి ఎడ్ల బండలాగుడు పందాల పోటీలు నిర్వహిస్తున్నట్లు నెమలిగుండ్ల రంగనాయకస్వామి దేవస్థానం చైర్మన్ కన్నసాని చిన్న ఓబులేసు ఆదివారం తెలిపారు. ఆసక్తి కలిగిన ఎడ్ల యజమానులు శనివారం ఉదయం 6 గంటలలోపు ఎంట్రీ ఫీజు రూ.500 చెల్లించి తమ ఎడ్లజతల పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఈ ఎండ్ల పందేల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా రూ.70,116, రెండో బహుమతిగా రూ.50 వేలు, మూడో బహుమతిగా రూ.40, నాల్గవ బహుమతిగా రూ.30 వేలు, ఐదో బహుమతి రూ.20 వేలు, ఆరో బహుమతి రూ.10,116 ను అందజేస్తున్నట్లు వారు తెలిపారు. పూర్తి వివరాలకు దొక్కుపల్లె వెంకట సుబ్బారెడ్డి సెల్:95023 69480, వేల్పుల గోవింద రాజు సెల్: 95509 67713 నంబర్లను సంప్రదించాలన్నారు.

సత్తా చాటిన గుంటూరు జిల్లా ఎడ్లు



బండ లాగుడు పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

గిద్దలూరు రూరల్: శ్రీరామనవమి పండుగ సందర్భంగా గిద్దలూరు ముండ్లపాడు రోడ్డులోని అభయాంజనేయస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయం ఆవరణలో ఆదివారం నిర్వహించిన న్యూ కేటగిరీ రాష్ట్ర స్థాయి ఎడ్ల పోటీల్లో గుంటూరు జిల్లా ఎడ్లు సత్తా చాటి ప్రథమ స్థానంలో నిలిచాయి. ఈ ఎడ్ల పోటీలను స్థానిక ఎమ్మెల్యే అన్నా రాంబాబు ప్రారంభించారు. తాడేపల్లి లక్కిరెడ్డి నిక్కిత్‌రెడ్డి ఎడ్లు 2769 అడుగుల దూరం బండను లాగి మొదటి బహుమతి కింద రూ.50 వేలను, వైఎస్సార్ జిల్లా కాశినాయన మండలం శీలం జగన్మోహన్‌రెడ్డి ఎడ్లు 2732 అడుగులు బండను లాగి రెండో బహుమతి రూ.30 వేలను , గడివేముల కలాం బాష, అర్ధవీడు జాఫర్‌సాహెబ్ ఎడ్లు 2286 అడుగులు లాగి మూడో బహుమతి రూ.20 వేలు, గిద్దలూరుకు చెందిన దుర్వేసుల నారాయణకు చెందిన ఎడ్లు 2093 అడుగులు దూరం బండ లాగి నాల్గవ బహుమతి రూ.10 వేలు, తెల్లవాడు గ్రామం వడ్డెపోగు జయన్నకు చెందిన ఎడ్లు 2072 అడుగుల దూరం లాగి ఐదో బహుమతి రూ.5 వేలను దక్కించుకున్నాయి. ఈ ఎడ్ల పోటీలను తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు ముద్దర్ల శ్రీను, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

ఊరూ వాడా సంబరం

గత ప్రభుత్వ హయాంలో అప్పులపాలై ఆర్థికంగా కుదేలైన డ్వాక్రా మహిళల రుణాలు మాఫీ చేస్తానన్న హామీ మేరకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రాగానే రెండు విడతలుగా రుణాలు మాఫీ చేశారు. తాజాగా మూడో విడత రుణాలు మాఫీ చేయడంతో మహిళల ఆనందానికి అవధులు లేవు. జిల్లాలో మూడో విడతలో రుణమాఫీ నగదు పొందిన మహిళలు ఊరూరా సంబరాలు చేసుకుంటున్నారు. తమ అప్పుల భారాన్ని తొలగించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చిత్రపటాలకు క్షీరాభిషేకాలు చేస్తున్నారు.



ఒంగోలులో మహిళలకు వైఎస్సార్ ఆసరా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

జిల్లాలో లబ్ధిపొందుతున్న డ్వాక్రా మహిళలు
3,58,732

మొదటి రెండు విడతల్లో జిల్లాలో మాఫీ అయిన డ్వాక్రా రుణాలు
రూ.**558.84** కోట్లు

మూడో విడతలో మాఫీ అయిన రుణాలు
రూ.**279.42** కోట్లు

- జిల్లా వ్యాప్తంగా అంబరాన్ని అంటుతున్న వైఎస్సార్ ఆసరా సంబరాలు
- మూడో విడత డ్వాక్రా రుణాల మాఫీపై జిల్లా వ్యాప్తంగా ఆనందోత్సాహాలు
- మహిళలు స్వయం శక్తిగా ఎదిగేందుకు ప్రభుత్వ తోడ్పాటు

సాక్షి ప్రతినిధి, ఒంగోలు:

జిల్లా వ్యాప్తంగా వైఎస్సార్ ఆసరా సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. గ్రామ గ్రామాన డ్వాక్రా మహిళల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి. 2019 సాధారణ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం తను అధికారంలోకి రాగానే డ్వాక్రా అక్కచెల్లెమ్మల డ్వాక్రా రుణాలన్నీ నాలుగు విడతల్లో మాఫీ చేస్తానని ప్రతిపక్ష నాయకుడి హోదాలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆ మేరకు అధికారంలోకి వచ్చిన తరువాత డ్వాక్రా రుణాలు మాఫీ చేసుకుంటూ వస్తున్నారు. అందులో భాగంగా ఇప్పటికే రెండు విడతల్లో రుణాలు మాఫీ చేశారు. ప్రస్తుతం మూడో విడత రుణ మాఫీకి సంబంధించిన నగదు నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తుండటంతో సీఎం జగన్‌కు కృతజ్ఞతగా వైఎస్సార్ ఆసరా సంబరాలు పండుగ వాతావరణంలో చేసుకుంటున్నారు. మండలాల వారీగా వైఎస్సార్ ఆసరా సంబరాలు ఉత్సవాలను తలపిస్తున్నాయి. మార్చి 25వ తేదీన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దెందులూరులో మూడో విడత ఆసరా పథకాన్ని ప్రారంభించారు. అందుకుగాను మార్చి 26వ తేదీ నుంచి ఏప్రిల్ 5వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా ప్రతి మండలంలో వైఎస్సార్ ఆసరా సంబరాలు చేపట్టాలని ప్రభుత్వం షెడ్యూలు విడుదల చేసింది. ఆమేరకు జిల్లా వ్యాప్తంగా వైఎస్సార్ ఆసరా సంబరాలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఇప్పటికే పలు మండలాల్లో సంబరాలు పూర్తి చేశారు.

- ఏప్రిల్ 3వ తేదీన పామూరు, పెదచెర్లోపల్లి, కొండపి, మర్రిపూడి, పొన్నలూరు, మద్దిపాడు, నాగులుప్పలపాడు మండలాల్లో నిర్వహిస్తారు.
- 4వ తేదీన చీమకుర్తి, సంతనూతలపాడు, పెద్దారవీడు, దోర్నాల, పొదిలి, గిద్దలూరు, కొమరోలు, సీఎస్‌పురం, రాచర్ల మండలాల్లో నిర్వహిస్తారు.
- ఏప్రిల్ 5వ తేదీన మార్కాపురం, ఒంగోలు, కొత్తపట్నం, బేస్తవారిపేట, అర్థవీడు, కంభం, కొనకనమిట్ల మండలాల్లో నిర్వహిస్తారు.

రెండు విడతల్లో రూ.558.84 కోట్ల రుణ మాఫీ

2019 ఏప్రిల్ 11వ తేదీకి ముందు స్టేట్ లెవల్ బ్యాంకింగ్ కమిటీ ఇచ్చిన రుణాల జాబితా ప్రకారం రుణాలు మాఫీ చేస్తున్నారు. ఇప్పటి వరకు రెండు విడతల్లో జిల్లాలోని డ్వాక్రా మహిళలకు రూ.558.84 కోట్ల రుణాలు మాఫీ అయ్యాయి. ప్రతి విడతలోనూ 3,58,732 మంది మహిళలకు ఆర్థిక ప్రయోజనం చేకూరుతోంది.



కంభంలో సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న వైఎస్సార్ ఆసరా లబ్ధిదారులు, ఎమ్మెల్యే అన్నా

డీఆర్‌డీఏ పరిధిలోని డ్వాక్రా గ్రూపులు.. వాటి వివరాలు

నియోజకవర్గం	గ్రూపుల సంఖ్య	సభ్యులు	మూడో విడత వాయిదా (రూ.కోట్లలో)
దర్శి	4347	42946	32.54
గిద్దలూరు	4661	45730	30.34
కనిగిరి	3710	36796	27.11
కొండపి	6044	59100	50.06
మార్కాపురం	3326	32905	24.94
ఒంగోలు	1785	17566	14.57
సంతనూతలపాడు	4613	45367	40.38
యర్రగొండపాలెం	2791	27354	14.29
మొత్తం	31277	307764	234.23

మెప్మాకు సంబంధించిన డ్వాక్రా గ్రూపులు.. వాటి వివరాలు

పట్టణం/ నగరం	డ్వాక్రా గ్రూపుల సంఖ్య	సభ్యుల సంఖ్య	మూడో విడత వాయిదా (రూ.కోట్లలో)
గిద్దలూరు	623	5452	4.85
కనిగిరి	516	4951	4.49
మార్కాపురం	1052	9305	7.98
ఒంగోలు	2848	27581	24.23
చీమకుర్తి	393	3679	3.64
మొత్తం	5432	50968	45.19

చేనేత రంగాన్ని నిర్వీర్యం చేసింది చంద్రబాబే

- లోకేష్‌ది టీడీపీ సంక్షోభయాత్రే
- ఎమ్మెల్సీ పోతుల సునీత



ఎమ్మెల్సీ పోతుల సునీత

చీరాల: పద్నాలుగేళ్ల పాటు సీఎంగా పని చేసిన చంద్రబాబు హయాంలోనే చేనేత రంగం నిర్వీర్యం అయిందని, ఆప్కో వంటి సంస్థలకు డబ్బులు చెల్లించకుండా ఆ రంగం కుదేలవ్వడానికి కారణమయ్యారని ఎమ్మెల్సీ, వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు పోతుల సునీత విమర్శించారు. ఆదివారం చీరాల్లోని ఆమె నివాసంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. గతంలో చేనేత రంగానికి ఎటువంటి సంక్షేమ పథకాలు అమలు చేయకపోవడంతో పాటు ఆప్కో ద్వారా చేనేత వస్త్రాలు కొనుగోలు చేయకపోవడంతో అప్పుల బాధతో చేనేత కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేనేత రంగానికి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు మగ్గం ఉన్న చేనేత కార్మికులకు ఏడాదికి రూ.24 వేలు అందిస్తున్నారన్నారు. దీని ద్వారా చేనేతలు సొంతంగా మగ్గం నేసుకుంటున్నారన్నారు. అలానే చేనేతలకు నాలుగు కార్పొరేషన్ల చైర్మన్లు, తనకు ఎమ్మెల్సీ ఇచ్చారన్నారు. పుట్టపర్తి పాదయాత్రలో లోకేష్ పులివెందులలో జగన్ ప్రాబల్యం తగ్గిందని విమర్శలు చేయడాన్ని ఆయన ఖండించారు. ముఖ్యమంత్రి కొడుకు అయ్యుండి కనీసం మంగళగిరిలో ఎమ్మెల్యేగా కూడా గెలవలేక పోయారని ఎద్దేవా చేశారు. మళ్లీ మంగళగిరిలో పోటీ చేసి గెలిచే సత్తా లోకేష్‌కు లేదన్నారు. నారా లోకేష్ చేసే పాదయాత్ర టీడీపీకి సంక్షోభ యాత్రేనన్నారు. కనీసం వార్డు మెంబర్, ఎమ్మెల్యేగా గెలవని లోకేష్ పాదయాత్ర ఏ హోదాలో చేస్తారని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమం, అభివృద్ధి పథకాలు అందించారన్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం

- సంక్షేమం, అభివృద్ధి చేశాము కాబట్టే ప్రతి గడపకు వెళుతున్నాం
- 32వ డివిజన్‌లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రీజినల్ కో ఆర్డినేటర్, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డి



ఇంటింటికీ తిరుగుతూ వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ రీజనల్ కోఆర్డినేటర్ బాలినేని శ్రీనివాసరెడ్డి

ఒంగోలు సబర్బన్: ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని వైఎస్సార్‌సీపీ రీజినల్ కో ఆర్డినేటర్, ఒంగోలు ఎమ్మెల్యే, బాలినేని శ్రీనివాస రెడ్డి అన్నారు. ఒంగోలు నగరంలోని 32వ డివిజన్‌లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బాలినేని ఆదివారం నిర్వహించారు. గద్దలగుంటలోని గాంధీ బొమ్మ సెంటర్ నుంచి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అందుతున్న తీరును స్వయంగా బాలినేని అడిగి తెలుసుకున్నారు. ఒంగోలు నగరంతో పాటు నియోజకవర్గంలోని అన్ని సమస్యలను పరిష్కరించటమే లక్ష్యంగా చేసుకొని ముందుకు సాగుతున్నామన్నారు. ప్రజల ఇబ్బందులు ఏమైనా ఉంటే తన ఇంటి తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లలా చేసుకొని పాలన సాగిస్తుందని వెల్లడించారు. అందుకే ధైర్యంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాలనపై ఆరా తీస్తున్నామన్నారు. గద్దలగుంటలో కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి పనులు చేపట్టామని, ఇంకా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని చెప్పారు. ఇప్పటికే ఒంగోలు నగరంలో 13 డివిజన్లు పర్యటించామని, ప్రస్తుతం 32వ డివిజన్‌లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వెల్లడించారు. చంద్రబాబు నాయుడు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అప్పులు చేస్తుందని అసత్య ప్రచారం చేస్తున్నాడని ధ్వజమెత్తారు. గతంలో చంద్రబాబు చేసిన అప్పులెన్ని, ప్రస్తుతం సీఎం వైఎస్ జగన్ చేస్తున్న అప్పులు ఎన్ని అని నిలదీశారు. చంద్రబాబు ప్రజలకు ఏమైనా అమ్మ ఒడి ఇచ్చాడా, డ్వాక్రా రుణాలు మాఫీ చేశాడా...ఆసరా ఇచ్చాడా...పాఠశాలల్లో నాడు-నేడు ఆధునికీకరణ పనులు చేపట్టాడా...ఇలా చెప్పుకుంటూ పోతే లెక్కకు మిక్కిలిగా సంక్షేమ, అభివృద్ధి పథకాలు సీఎం వైఎస్ జగన్ చేస్తున్నారని చెప్పారు. చంద్రబాబు చేసిందల్లా ఎల్లో మీడియాకు, టీడీపీ కార్యకర్తలు, నాయకులకు దోచిపెట్టాడని విమర్శించారు. కేవలం మహిళలకు సంబంధించిన సంక్షేమ పథకాలకే సీఎం వైఎస్ జగన్ ఇప్పటి వరకు రూ.2 లక్షల కోట్లు నేరుగా బ్యాంకు అకౌంట్లకు జమ చేశాడని గుర్తు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు, పార్టీ జిల్లా అధ్యక్షురాలు తమ్మినేని మాధవి, 32వ డివిజన్ కార్పొరేటర్ తాడి కృష్ణలత, డిప్యూటీ మేయర్ వెలనాటి మాధవరావు, పార్టీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు కఠారి శంకర్, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు గంటా రామానాయుడు, కార్పొరేటర్లు గోలి లక్ష్మీ కోటేశ్వరమ్మ, ఈదర సురేష్ బాబు, చల్లా తిరుమలరావు, చింతపల్లి గోపీ చంద్, శ్రీరాం నాగభూషణం, నాగం వెంకట శేషయ్య, పసుపులేటి శ్రీనివాసరావు, ట్రేడ్ యూనియన్ నాయకులు పుచ్చకాయల గోవర్ధన్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు చావల శ్రీనివాస రావు, చింతగుంట్ల సువర్ణ, బొమ్మినేని మురళి, తూము పద్మ, మీరావలి, 32వ డివిజన్ నాయకులు డివిజన్ అధ్యక్షుడు కోసూరి శేఖర్, తోటపల్లి సోమశేఖర్, చిట్టెం సురేష్, మన్నేపల్లి అంకబాబు, జువ్విశెట్టి వెంకట్రావు, నత్తల బీమేష్, గాజుల సాయి, ఓగిరాల వెంకట్రావు, తోటపల్లి వెంకటేష్, గరికపాటి గోపాల కృష్ణ.తో పాటు పలువురు పాల్గొన్నారు.

నేటి నుంచి పది పరీక్షలు

- రెగ్యులర్‌కు 175, ఓపెన్‌కు 31 కేంద్రాలు సిద్ధం
- హాల్‌టికెట్ చూపిస్తే రెగ్యులర్ విద్యార్థులకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం
- నేటి నుంచే ఒంటిపూట బడులు... పది పరీక్షలు ఉన్నచోట మధ్యాహ్నం నుంచి పాఠశాలలు



సమీక్షిస్తున్న డీఈవో పి.రమేష్

ఒంగోలు: పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధమైంది. ఇప్పటికే పలు దఫాలు జిల్లాలోని చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్టుమెంటల్ ఆఫీసర్లతోపాటు విద్యాశాఖ అధికారులతోను కలెక్టర్ ప్రత్యేకించి సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. పరీక్షల నిర్వహణలో ఏ చిన్న పొరబాటు ఉండరాదని, అందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

నేటి నుంచి పరీక్షలు ప్రారంభం:

రెగ్యులర్ పది పరీక్షలు:

మొత్తం 175 పరీక్ష కేంద్రాలున్నాయి. వాటిలో సమస్యాత్మక కేంద్రాలుగా వైడిపాడు, సీఎస్‌పురం, కొమరోలు, పిటికాయగుళ్ల, రాచర్ల, యాచవరం ప్రభుత్వ/ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఇవి కాకుండా 37 సెంటర్లు సీ జోన్‌లో ఉండడంతో సిట్టింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేస్తున్నారు. రెగ్యులర్ విద్యార్థులు 28,902, ఫెయిలైన అభ్యర్థులు 350, వెరసి 29,252 మంది పరీక్షలు రాస్తున్నారు. వీరికి ఉదయం 9.30 నుంచి 12.45 గంటల వరకు పరీక్ష జరుగుతుంది. ప్రతిరోజు విద్యార్థులను ఉదయం 8.30 గంటల నుంచే పరీక్షలకు అనుమతిస్తారు. 8.45 గంటల వరకు సాధారణ తనిఖీ అనంతరం పరీక్ష రూములోనికి పంపుతారు. 8.45 నుంచి 9 గంటల వరకు ఓఎంఆర్ షీట్లు ఇస్తారు. ఎవరైనా విద్యార్థి ఆన్సర్ బుక్‌లెట్‌లో తన హాల్‌టికెట్ నంబర్, పేరు రాస్తే వాటిని మూల్యాంకనం చేయరు. విద్యార్థులు చదువుతున్న పాఠశాల యూనిఫాం ధరించి రాకూడదు. 9.30 నుంచి 12.45 వరకు పరీక్ష నిర్వహిస్తారు. ఈ పరీక్షలు ఏప్రిల్ 18వ తేదీ వరకు నిర్వహిస్తారు.

సెల్ రహితంగా పరీక్షలు నిర్వహణ:

పరీక్ష కేంద్రం ఆవరణలో ఏ ఒక్కరూ సెల్‌ఫోన్ వినియోగించకుండా ఆదేశాలు జారీ అయ్యాయి. పర్యవేక్షణకు నియమితులైన మండల విద్యాశాఖ అధికారులు సైతం తమ మొబైల్ ఫోన్లను తమ వాహనాల్లోనే ఉంచాలని, పరీక్ష కేంద్రంలోకి తీసుకురారాదంటూ హెచ్చరికలు జారీ అయ్యాయి. టాయిలెట్లు, లైటింగ్, రక్షిత మంచినీరు, అవసరమైన వారికి స్క్రైబ్‌ల ఏర్పాటు, బల్లలు ఏర్పాటు తదితరాలపై ప్రత్యేకంగా చర్చించారు. పరీక్ష కేంద్రం ఆవరణలో విధులు నిర్వహించే పోలీసులు, చివరకు మెడికల్ స్టాఫ్ వద్ద కూడా సెల్‌ఫోన్ లేకుండా చర్యలు చేపట్టారు. పరీక్షల నిర్వహణకు మొత్తంగా 1600 మంది స్టాఫ్‌ను నియమించారు.

ఓపెన్ స్కూల్ పరీక్షలు 17వ తేదీ వరకు:

ఓపెన్ స్కూల్ పదో తరగతి, ఇంటర్ పరీక్షలు ఈనెల 3 నుంచి 17వ తేదీ వరకు నిర్వహిస్తారు. మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్ష ఉంటుంది. పదో తరగతి పరీక్షలు 9 కేంద్రాల్లో 1747 మంది రాస్తుండగా, ఇంటర్ పరీక్షలు 22 కేంద్రాల్లో 4912 మంది హాజరవుతున్నారు. వీటికి పదో తరగతికి మూడు, ఇంటర్‌కు మూడు సిట్టింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేశారు. ఎక్కడైనా మాల్ ప్రాక్టీస్‌కు సహకరించినట్లయితే వారిపై పరీక్షల చట్టం 25 ప్రకారం క్రిమినల్ కేసు నమోదు చేయనున్నారు. ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరు.

హాల్ టికెట్ చూపిస్తే ఉచిత ప్రయాణం:

పదో తరగతి రెగ్యులర్ విద్యార్థులు హాల్ టికెట్ చూపిస్తే ఉచిత ప్రయాణానికి అవకాశం కల్పించాలని ఆర్టీసీ అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. విద్యార్థి పరీక్షకు హాజరయ్యేందుకు, పరీక్ష ముగిసిన తరువాత తిరిగి వెళ్లేందుకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించారు. పలు ప్రాంతాల్లో విద్యార్థుల సౌకర్యార్థం బస్సులు నడపాలని ఆదేశించింది.

ఈ నెల 20 నుంచి సమ్మేటివ్-2 పరీక్షలు

1 నుంచి 9వ తరగతి వరకు సమ్మేటివ్ 2 పరీక్షలు ఈనెలలోనే పూర్తి చేయాలని విద్యాశాఖ నిర్ణయించింది. ఈనెల 20 నుంచి 29వ తేదీ వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. 1 నుంచి 5 తరగతుల వరకు 20న ప్రథమ భాష, 24న ఆంగ్లం, 25న గణితం పరీక్షలు నిర్వహిస్తారు. 26న 3,4 తరగతులకు మాత్రమే ఎన్విరాన్‌మెంటల్ సైన్స్, 27న 3, 4, 5 తరగతులకు ఓఎస్ఎస్‌సీ (సంస్కృత) పరీక్ష నిర్వహిస్తారు. 6 నుంచి 9 తరగతులకు ఈనెల 20న ప్రథమభాష, 24న ద్వితీయ, 25న ఆంగ్లం, 26న గణితం, 27న జనరల్ సైన్స్, 28న సోషల్ స్టడీస్, 29న కాంపోజిట్ కోర్సు పరీక్ష నిర్వహిస్తారు. ఈ పరీక్షలు ప్రతిరోజు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12.15 గంటల వరకు నిర్వహిస్తారు.

నేటి నుంచి ఒంటి పూట బడులు

జిల్లాలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో ఒంటిపూట బడులు సోమవారం నుంచి ప్రారంభమవుతున్నాయి. ఉదయం 7.45 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు తరగతులు నిర్వహిస్తారు. ఒకటో తరగతి మొదలు 9వ తరగతి వరకు ఈనెలాఖరు వరకు ఇదే షెడ్యూలు ప్రకటించారు. 30వ తేదీతో పాఠశాల విద్యా సంవత్సరం ముగుస్తుంది. ప్రతిరోజు మధ్యాహ్నం 12.30 గంటల వరకు జగనన్న గోరుముద్ద అందిస్తారు. అనంతరం విద్యార్థులు ఇళ్లకు వెళతారు. పదో తరగతి పరీక్షలు నిర్వహించే పాఠశాలల్లో మాత్రం పది పరీక్షలు ముగిసిన అనంతరం ఒంటిపూట బడులు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ /జిల్లా పరిషత్/మండల పరిషత్/ ఎయిడెడ్‌తోపాటు అన్ని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు తప్పకుండా ఒంటిపూట బడులు నిర్వహించాలని ఆదేశించారు.

సింహ వాహనంపై చెన్నకేశవస్వామి



సింహ వాహనంపై దర్శనం ఇచ్చిన స్వామి వారు



కూచిపూడి నృత్యం ప్రదర్శించిన చందూ డ్యాన్స్ అకాడమీ బృందం

ఒంగోలు టౌన్: నగరంలోని కేశవస్వామి పేటలో వేంచేసియున్న ప్రసన్న చెన్నకేశవ స్వామి దేవస్థానంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామివారు సింహ వాహనంపై దర్శనమిచ్చారు. భారీ సంఖ్యలో పాల్గొన్న భక్తులు స్వామివారిని దర్శించి తరించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలలు ఆసక్తిగా తిలకించారు. చందూ డ్యాన్స్ అకాడమీ బృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్యం అలరించింది. కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ ఈదుపల్లి గురునాథరావు, కార్యనిర్వహణాధికారి డి.రజనికుమారి, ధర్మకర్తల మండలి సభ్యుడు కుర్రా ప్రసాద్ బాబు, పుచ్చకాయల గోవర్ధనరెడ్డి, దార్ల వెంకట రమణమ్మ, జూటూరి గీతకుమారి, నెమ్మాని హరి ప్రియదేవి సూపర్ బజారు డైరెక్టర్ వి.మురళి , దేవస్థాన అర్చకస్వాములు రమానాథ్, కూరపాటి ఆంజనేయ అవధాని, త్రినాథ్ చక్రవర్తి, నాగార్జున దేవ్, శ్రీధర్, రాంబాబు పాల్గొన్నారు.

క్లుప్తంగా

వైద్యుల అసోసియేషన్ ఎన్నిక


డాక్టర్ రాహుల్


బంకారత్నం

ఒంగోలు అర్బన్: ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుల అసోసియేషన్ జిల్లా కార్యవర్గ ఎన్నిక ఆదివారం జరిగింది. జిల్లా అధ్యక్షులుగా పూసలపాడు వైద్యాధికారి డాక్టర్ కె. రాహుల్, జిల్లా జనరల్ సెక్రటరీగా తూర్పు గంగవరం వైద్యాధికారి డాక్టర్ బంకా రత్నం ఏకగ్రీవంగా ఎన్నియ్యారు. జిల్లా కార్యవర్గం కమిటీలో ఉపాధ్యక్షులుగా డాక్టర్ ఎం ఒనారి యేలు, కె. సరస్వతి, జాయింట్ సెక్రటరీలుగా వి జ్యోతి, పి. ప్రవీణ్, వి. సునీల్ నాయక్, ఆర్గనైజింగ్ సక్రటరీగా కాజ నాయబ్‌రసూల్, పబ్లిసిటీ సెక్రటరీగా కరవది డాక్టర్ ఎం. సుందర్ ప్రసాద్, ట్రెజరర్‌గా ఎం. రమేష్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా చైతన్య దీపక్, అక్తర్ రసూల్, కె. శ్రీధర్ రెడ్డి, కె. రజత మానస, బి. కిరణ్మయి, ఎస్. నాగరాజ్యలక్ష్మి ఎంపిక య్యారు. జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే డాక్టర్‌ల సంక్షేమం, సమస్యల పరిష్కారంపై అసోసియేషన్ కృషి చేస్తున్నట్లు నూతన కార్యకవర్గం తెలిపింది.

ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య


మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

హనుమంతునిపాడు: ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన మండల పరిధిలోని దొడ్డచింతలలో ఆదివారం జరిగింది. పోలీసుల సమాచారం మేరకు..దొడ్డి చింతల ఎస్సీ కాలనీకి చెందిన పరిశపోగు నేహమ్య రెండో కుమారుడు పరిశపోగు రవితేజ (21) గ్రామంలో ఇంటి వద్దే ఉంటూ చెడు వ్యసనాలకు అలవాటు పడటంతో తల్లిదండ్రులు మందలించారు. ఇటీవల పోలీసులు పిలిచి కౌన్సెలింగ్ ఇచ్చి పంపించారు. ఈ క్రమంలో శనివారం రాత్రి ఇంట్లో అందరూ నిద్రిస్తున్న సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఉదయాన్నే తల్లిదండ్రులు గమనించి పోలీసులు సమాచారం ఇచ్చారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కనిగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జి.కృష్ణపావని తెలిపారు.

ఉత్సాహంగా రాష్ట్రస్థాయి ఎడ్ల పోటీలు


పోటీలో బండను లాగుతున్న ఎడ్లు

దొనకొండ: మండలంలోని కొచ్చెర్లకోటలో వీరాంజనేయ స్వామి తిరునాళ్ల సందర్భంగా రాష్ట్ర స్థాయి ఎడ్ల బండ లాగుడు పోటీలు ఉత్సాహంగా నిర్వహించారు. పోటీల్లో గిద్దలూరు మండలం కొండపేట గ్రామానికి చెందిన మీనిగ కాశయ్య ఎడ్లు 2757 అడుగులు లాగి ప్రథమస్థానంలో నిలిచాయి. బేస్తవారిపేట మండలం జేసీ అగ్రహారానికి చెందిన లక్కు నాగశివశంకర్ ఎడ్లు 2706 అడుగులు లాగి రెండో స్థానంలో, పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మండలం శ్రీనివాసపురం కాలనీకి చెందిన సప్పిలి అంజిరెడ్డి ఎడ్లు 2600 అడుగులు లాగి మూడవ స్థానంలో, దర్శి మండలం దర్శికి చెందిన గానుగపంట రాజశేఖరరెడ్డి ఎడ్లు 2304 అడుగులులాగి నాల్గవస్థానంలో నిలిచాయి. దాతలు గాజులపల్లి నాగిరెడ్డి, నాగార్జునరెడ్డి, జాజుల వెంకటేశ్వరరెడ్డి, వడ్లమూడి వెంకటేశ్వర్లు వైస్ ఎంపీపీ వడ్లమూడి వెంకటేశ్వర్లు, రామిరెడ్డి కలికిరెడ్డి సమకూర్చిన నగదు బహుమతులు రూ.50 వేలు, రూ.30 వేలు, రూ.20 వేలు, రూ.10 వేలు విజేతలకు గ్రామస్తులు అందజేశారు.

రుణమాఫీ సీఎం వైఎస్ జగన్‌కే సాధ్యం



ఆసరా సంబరాల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి


హాజరైన డ్వాక్రా మహిళలు

- డ్వాక్రా అయినా, రైతు రుణ మాఫీలు అయినా..
- మూడో విడత డ్వాక్రా రుణమాఫీ చేసినా చంద్రబాబు నోట అబద్ధాలే
- ఒంగోలు నగరంలో 25 వేల మంది పేదల ఇళ్ల పట్టాలకు అడ్డుపడిన దామచర్ల
- మే నెలలో ఒంగోలు నగరంలోని పేదలకు ఇళ్ల పట్టాలు
- వైఎస్సార్ ఆసరా సంబరాల్లో ఒంగోలు ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ రీజనల్ కో ఆర్డినేటర్ బాలినేని

ఒంగోలు సబర్బన్: పేదలు, నిరుపేదలు, డ్వాక్రా మహిళలు, రైతులు, ఇతర వర్గాలకు చెందిన వారికి చెందిన రుణాలు మాఫీ చేయటం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి మాత్రమే సాధ్యమని ఒంగోలు ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ రీజనల్ కో ఆర్డినేటర్, బాలినేని శ్రీనివాస రెడ్డి అన్నారు. ఈ మేరకు స్థానిక ఒంగోలు నగర పాలక సంస్థ కార్యాలయ ప్రాంగణంలో ఆదివారం మెప్మా-ఒంగోలు నగర పాలక సంస్థ సంయుక్తంగా నిర్వహించిన వైఎస్సార్ ఆసరా సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా డ్వాక్రా మహిళలకు రుణ మాఫీకి చెందిన చెక్కులను బాలినేని అందజేశారు. సంబరాల్లో జరిగిన సదస్సులో బాలినేని మాట్లాడుతూ వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి 2019 ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు రుణ మాఫీ చేసుకుంటూ పోతున్నారన్నారు. ప్రస్తుతం మూడో విడత రుణమాఫీ చేసినట్లు పేర్కొన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకునే నేత సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. డ్వాక్రా గ్రూపులు తాను ఏర్పాటు చేశానని, సెల్ ఫోన్‌ను తానే కనిపెట్టానంటున్న చంద్రబాబు డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు రుణ మాఫీ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. 2019 ఎన్నికలకు ముందు మాత్రం పసుపు-కుంకుమ పేరుతో మహిళలకు రూ. 10 వేల చొప్పున ప్రభుత్వ సొమ్ము బ్యాంకులో జమ చేశారని గుర్తు చేశారు. ఐదేళ్ళ పాటు డ్వాక్రా మహిళలను నానా ఇబ్బందులు పెట్టి ఎన్నికల సమయంలో ఒక్కొక్కరికి రూ. 10 వేలు బ్యాంకులో వేస్తే ఓట్లు వేస్తారని అని చంద్రబాబును నిలదీశారు. మూడు విడతల పాటు డ్వాక్రా అక్కచెల్లెమ్మకు రుణాలు మాఫీ చేస్తే ఈనాడు, ఆంధ్రజ్యోతి, ఏబీఎన్‌లాంటి పచ్చ పత్రికలు, టీవీ ఛానళ్ళు మాత్రం డ్వాక్రా మహిళలకు నాలుగో విడత రుణ మాఫీని సీఎం వైఎస్ జగన్ చేయడని అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. 2014లో టీడీపీకి అధికారం ఇస్తే అప్పట్లో గెలిచిన దామచర్ల జనార్దన్ చేసిందేమిటని ప్రశ్నించారు. ఐదేళ్ళ టీడీపీ పాలనలో జనార్దన్ ఒక్క పేదవానికైనా ఇళ్ళ పట్టా ఇచ్చాడా...అని నిలదీశాడు.

8 వేల మంది పేదలకు ఇళ్ల పట్టాలు

తాను గతంలో ఒంగోలు నగరంలో 8 వేల మంది పేదలకు ఇళ్ళ పట్టాలు ఇచ్చానని బాలినేని అన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రాగానే 25 వేల మందికి ఇళ్ళ పట్టాలు ఇద్దామని పూనుకుంటే కోర్టుకు వెళ్ళి దామచర్ల అడ్డుకున్నారని మండిపడ్డారు. హై కోర్టులో కేసులు వేసి అడ్డుకోలేదని దామచర్లను చెప్పాలంటూ డ్వాక్రా మహిళలకు తన ఆవేదనను వెలిబుచ్చారు. ఆ విధంగా చెబితే నేను పూజించే షిర్డీ సాయిబాబా మీద, తన ఇలవేల్పు వెంకటేశ్వర స్వామి మీద ఒట్టేస్తానని శపథం చేశారు. అవసరమైతే ఎమ్మెల్యే పదవికి కూడా రాజీనామా చేస్తానని దామచర్లకు సవాల్ విసిరారు. అందుకే ఆ ప్లాట్లతో పనిలేకుండా 25 వేల మంది నిరుపేదలకు ఇళ్ళ పట్టాలు ఇచ్చేందుకు సీఎం వైఎస్ జగన్ రూ. 200 కోట్లు కేటాయించారన్నారు. అందరికీ మే నెలలో ఇళ్ళ పట్టాలు ఇచ్చేందుకు రంగం సిద్ధం చేశామని బాలినేని ప్రజలకు భరోసా ఇచ్చారు. ఒంగోలు నగర ప్రజలకు అర్ధరాత్రులు కాకుండా పట్టపగలే మంచినీరు ఇచ్చే విధంగా ప్రణాళికలు రూపొందించామన్నారు. రూ. 350 కోట్లు సీఎం వైఎస్ జగన్ మంజూరు చేశారని, త్వరలో టెండర్లు పిలుస్తామన్నారు. సీఎం వైఎస్ జగన్ చేతులు మీదుగా మే నెలలో శంకుస్థాపన చేయిస్తామని కూడా ప్రజలకు సూచించారు. ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ మెప్మా ఆధ్వర్యంలో డ్వాక్రా రుణాల మాఫీ మూడో విడతలో రూ. 24.23 కోట్లు చేశారన్నారు. గత రెండు విడతల్లో రూ. 94.80 కోట్ల రుణ మాఫీ జరిగిందని గుర్తు చేశారు.

సదస్సుకు మెప్మా ఏఎస్ఎస్ డి.సి.హెచ్ కొండయ్య అధ్యక్షత వహించారు. డ్వాక్రా మహిళలకు బాలినేని చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఒంగోలు నగర పాలక సంస్థలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు బట్టలు పంపిణీ చేశారు. మెప్మా పీడీ తేళ్ల రవి కుమార్, ఒంగోలు కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు, డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ, కార్పొరేటర్లు ఈదర సురేష్ బాబు, తన్నీరు నాగజ్యోతి, గోలి లక్ష్మీ కోటేశ్వరమ్మ, చింతపల్లి గోపీ చంద్, బేతంశెట్టి శైలజ, గండు ధనలక్ష్మితో పాటు పలువురు కార్పొరేటర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో కిరాణా షాపు దగ్ధం

పొన్నలూరు: విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో కిరాణా షాపు దగ్ధమైంది. ఈ సంఘటన మండలంలోని రాజోలుపాడులో ఆదివారం జరిగింది. వివరాల్లోకి వెళితే.. రాజోలుపాడు గ్రామానికి చెందిన ఉక్కలం సురేష్ గ్రామంలో కిరాణాషాపు నిర్వహిస్తున్నాడు. ఆదివారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించి ఒక్కసారిగా షాపులో మంటలు అలుముకున్నాయి. దీంతో స్థానికులు గమనించి మంటలు పక్కనే ఉన్న గృహాలకు అంటుకోకుండా సకాలంలో మంటలను అదుపు చేశారు. ప్రమాదంలో రూ.80 వేల విలువైన వస్తులు దగ్ధమైనట్లు బాధితుడు వాపోయాడు.

ట్రాక్టర్ ఢీకొని ఆటో డ్రైవర్ మృతి

టంగుటూరు: ఆగి ఉన్న ట్రాక్టర్‌ను ఢీకొని ఆటో డ్రైవర్ మృతి చెందాడు. ఈ సంఘటన మండలంలోని సూరారెడ్డిపాలెం సమీపంలో శనివారం రాత్రి చోటు జరిగింది. వివరాల్లోకి వెళితే.. కొత్తపట్నం మండలం సంకువానికుంట గ్రామానికి చెందిన సుదర్శి కోటేశ్వరరావు (50) ఆటో తోలుతూ జీవనం సాగిస్తుంటాడు, ఈ క్రమంలో శనివారం సాయంత్రం 8 గంటలకు ఒంగోలు నుంచి ఆటోలో ఇంటికి వస్తుండగా సూరారెడ్డిపాలెం సమీపంలో ట్రాక్టర్ ఢీకొనడంతో కోటేశ్వరరావుకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్‌కు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రతి ఇంట్లో సంక్షేమ కాంతులు

- ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలతో ప్రతి ఇంట్లో సంక్షేమ కాంతులు విరజిల్లుతున్నాయని ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. మండలంలోని బల్లిపల్లి సచివాలయంలోని తమటం వారిపల్లి, పుల్లాయపల్లి గ్రామాల్లో ఆదివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. స్థానికులు రోడ్లు, మురికినీటి కాలువల సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించగా.. తక్షణం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. పాస్‌బుక్‌లను ఆన్‌లైన్ చేయడం లేదని మహిళా రైతులు ఎమ్మెల్యేకు చెప్పగా.. వెంటనే వీఆర్ఓ, రెవెన్యూ సిబ్బందిని పిలిపించి రెండ్రోజుల్లో సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో కూడా ఇచ్చిన హామీలను 90శాతానికి పైగా అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదే నన్నారు. నవరత్నాల పథకాలతో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. పార్టీలకతీతంగా అర్హతే ప్రమాణికంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పథకాలను అందచేస్తున్నట్లు చెప్పారు. రైతుల సంక్షేమం కోసం ప్రతి గ్రామంలో ఆర్‌బీకే కేంద్రాలను ఏర్పాటు చేసి తక్షణ సాయం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే బుర్రా ఇంటింటికీ తిరిగి సమస్యలు తెలుసుకుని తక్షణ పరిష్కారానికి అధికారులను ఆదేశించారు. గడప గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందచేశారు. తొలుత పాలకొల్లు నాగిరెడ్డి, మీసాల వెంకట నారాయణ, గంగసాని రామసుబ్బారెడ్డి, తమటం గురవయ్య, పోలయ్యలకు ఎమ్మెల్యే బుర్రాకు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు సంగు సుబ్బారెడ్డి, మాజీ ఎంపీటీసీ బాల మాలకొండారెడ్డి, సర్పంచ్ ధనలక్ష్మి, కె.మోహన్‌రావు, దేవసహాయం, శ్రీహరిరెడ్డి, దారపురెడ్డి నర్శింహులు, శ్రీను, గుజ్జుల కోటిరెడ్డి, సత్యం రెడ్డి, పిల్లి లక్ష్మీనారాయణరెడ్డి, మాలీ యాదవ్ పాల్గొన్నారు.


పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

నియోజకవర్గ రోడ్లకు మహర్దశ

- మంత్రి సురేష్ చొరవతో రూ.7 కోట్లు మంజూరు

యర్రగొండపాలెం: నియోజకవర్గంలోని 11 రోడ్లను తారురోడ్లుగా అభివృద్ధి పరిచేందుకు రూ.7 కోట్లు మంజూరయ్యాయి. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ చొరవతో ప్రభుత్వం ఈ రోడ్లకు నిధులు మంజూరు చేసిందని ఆదివారం ఆయన కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. యర్రగొండపాలెం మండలంలోని గుర్రపుశాల- అమానిగుడిపాడు రోడ్డుకు రూ.95 లక్షలు, పుల్లలచెరువు మండలంలోని గారపెంట-పుల్లలచెరువు రోడ్డుకు రూ.95 లక్షలు, ఐటీవరం-చౌటపాచర్ల రోడ్డుకు రూ.40 లక్షలు, మాచర్ల రోడ్డు నుంచి పీఆర్‌సీ తండాకు వెళ్లే రోడ్డుకు రూ.60 లక్షలు, ముటుకుల-గుట్లపల్లి రోడ్డుకు రూ.51 లక్షలు, త్రిపురాంతకం మండలంలోని కేజీ రోడ్డు-నడిగడ్డ రోడ్డుకు రూ.70 లక్షలు, పెద్దారవీడు మండలంలోని సానికవరం-గుర్రపుశాల రోడ్డుకు రూ.50 లక్షలు, కేజీ రోడ్డు-చట్లమిట్ల రోడ్డుకు రూ.45 లక్షలు, కేజీ రోడ్డు-రేగుమానిపల్లె రోడ్డుకు రూ.95 లక్షలు, పెద్దదోర్నాల మండలంలోని కేజీ రోడ్డు-నల్లగుంట్ల రోడ్డుకు రూ.60 లక్షలు, వై.చర్లోపల్లి-చిలకచర్ల రోడ్డుకు రూ.40 లక్షల ప్రకారం నిధులు మంజూరయ్యాయని, ఈ రోడ్ల నిర్మాణానికి టెండర్లను త్వరలో ఆహ్వానించి పనులు వేగవంతంగా పూర్తిచేసేలా మంత్రి చర్యలు తీసుకుంటున్నారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

పవర్‌లిఫ్టింగ్ పోటీలకు ఎంపిక

ఒంగోలు: జిల్లాస్థాయిలో జరిగిన పవర్ లిఫ్టింగ్ పోటీల్లో సత్తా చాటి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించిన క్రీడాకారులను స్టెప్ చీఫ్ కోచ్ గుంటి రాజరాజేశ్వరి, కార్పొరేటర్ ఆదిపూడి గిరిజా శంకర శాండిల్యలు అభినందించారు. స్థానిక భారతీయ వ్యాయమ కళాశాలలో ఆదివారం ఈ ఎంపిక జరిగింది. సబ్ జూనియర్, జూనియర్స్, మాస్టర్స్ పవర్‌లిఫ్టింగ్ రాష్ట్రస్థాయి పోటీలు ఈ నెల 22,23 తేదీల్లో విశాఖలో జరగనున్నాయి. రాష్ట్రస్థాయిలో కూడా సత్తాచాటి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. జిల్లా పవర్‌లిఫ్టింగ్ అసోసియేషన్ కార్యదర్శి జి.భక్తధృవుడు, అధ్యక్షుడు వై.రమేష్, డైరెక్టర్ పవన్‌కుమార్, ఉపాధ్యక్షుడు రాఘవ, పీఈటీ బి.హెప్సీబా పాల్గొన్నారు.

కట్టుదిట్టంగా పది పరీక్షలు

- పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్
- ఉదయం 9.30 కు ఒక నిముషం ఆలస్యమైనా లోపలికి నో ఎంట్రీ
- ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు
- మాస్ కాపీయింగ్ కు పాల్పడితే చర్యలు
- ఎస్పీ మలికా గర్గ్ వెల్లడి


ఎస్పీ మలికా గర్గ్

ఒంగోలు టౌన్: నేటి నుంచి ఈనెల 18వ తేది వరకు జరిగే పదో తరగతి పరీక్షలు సజావుగా జరిగేలా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ మలికా గర్గ్ తెలిపారు. ఈమేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 వరకు నిర్వహించే పదవ తరగతి పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా ఒంగోలు సబ్ డివిజన్‌కు అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, మార్కాపురం, దర్శి డివిజన్‌లకు ఏఎస్పీ (క్రైమ్) యస్‌వీ శ్రీధరరావు, కనిగిరి సబ్ డివిజన్‌కు ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబులను ఇన్‌చార్జులుగా నియమించినట్లు తెలిపారు. పరీక్ష పత్రాలు భద్రపరిచే స్ట్రాంగ్ రూంల వద్ద సిబ్బందితో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామన్నారు. పరీక్ష పేపర్లు కేంద్రాలకు తీసుకొని వచ్చేటప్పుడు, పరీక్ష అయిపోయాక సమాధాన పత్రాలు తీసుకెళ్లే సమయంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వివరించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నందున కేంద్రాల వద్ద బయట వ్యక్తులు ఉండకుండా చర్యలు తీసుకున్నామని, పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసివేయిస్తున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా పరీక్షలు జరిగే 175 కేంద్రాల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా, మాల్ ప్రాక్టీస్‌కు అవకాశంలేకుండా ప్రశాంతంగా పరీక్షలు జరిగేలా పోలీసు అధికారులు విధులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి సర్కిల్‌కు మొబైల్ పెట్రోలింగ్ బృందాలను ఏర్పాటు చేశామని, పరీక్షలు జరుగుతున్న సమయంలో ఫ్లయింగ్ స్క్వాడ్‌లు నిరంతరం తిరుగుతూనే ఉంటాయని వెల్లడించారు.

పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎలాంటి ట్రాఫిక్ అవాంతరాలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉదయం 9.30కు ఒక్క నిముషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రంలోనికి అనుమతించమని, విద్యార్థులు, తలిదండ్రుల ఈ విషయాన్ని గమనించి సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకునేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులతో పాటు పరీక్షల విధులకు హాజరయ్యే అన్ని శాఖలకు చెందిన సిబ్బంది ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకొని రాకూడదని, పరీక్ష కేంద్రాల వద్ద ఇన్విజిలేటర్లు, పరీక్షలకు కేటాయించిన సిబ్బంది తప్ప ఇతరా సిబ్బంది, వ్యక్తులు ఉండరాదని స్పష్టంగా ఆదేశించారు. చిట్టీలు, పుస్తకాలు పెట్టి పరీక్షలు రాసినా, మాస్ కాపీయింగ్‌కు పాల్పడినా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి ఘటన జరిగినా 100,112,కు డయల్ చేయాలని, 9121102266 నెంబరు పోలీసు వాట్సప్‌కు సమాచారం అందించాలని ఎస్పీ మలికా గర్గ్ కోరారు.

పన్ను వసూళ్లలో రెండో స్థానం

- కనిగిరి మున్సిపాలిటీలో రూ.4.60 కోట్ల పన్ను వసూళ్లు
- ప్రత్యేక డ్రైవ్‌తో పక్కా ప్రణాళిక
- ప్రభుత్వ వడ్డీమాఫీ స్కీంతో పట్టణ ప్రజలపై తగ్గిన రూ.80 లక్షల భారం


కనిగిరి మున్సిపల్ కార్యాలయం

కనిగిరి రూరల్: ప్రభుత్వ వడ్డీ మాఫీ స్కీం.. మున్సిపల్ అధికారుల పక్కా ప్రణాళికా.. ప్రజా ప్రతినిధుల సహకారంతో ప్రత్యేక డ్రైవ్.. వెరసి కనిగిరి మున్సిపాలిటీ పన్ను వసూళ్లలో భేష్‌గా మారింది. 2015 ఆన్‌లైన్ కంప్యూటీకరణ జరిగినప్పటి నుంచి ఖాళీ స్థలాలు, ఇంటి పన్నులకు సంబంధించి ఉన్న బకాయిలు రూ.5.01 కోట్ల డిమాండ్ ఉండగా అందులో 90.10 శాతం పన్ను వసూలు చేసి జిల్లాలో రెండో స్థానంలో కనిగిరి నిలిచింది. అధికారులు చేపట్టిన ప్రత్యేక డ్రైవ్ ద్వారా ఆర్థిక సంవత్సరం మార్చి 31వ తేదీ నాటికి రూ.4.46 కోట్ల వసూలు జరిగినట్లు కమిషనర్ డీవీఎస్ నారాయణరావు తెలిపారు. గతేడాది 2021-22 నాటికి రూ.2 కోట్ల 86 లక్షల పన్నులు వసూళ్లు కాగా ఈ ఏడాది మార్చి 31నాటికి రూ.4.46 కోట్లు పన్నులు వసూలు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఇంకా 80 లక్షలు మాత్రమే మొండి పద్దుల బకాయిలు మిగిలాయి. మార్చి 17 నుంచి ప్రభుత్వ ప్రకటించిన వడ్డీ మాఫీ పథకం కింద పట్టణ ప్రజలకు రూ.80 లక్షల భారం తగ్గింది. పది శాత వడ్డీ తీసివేయడంతో పన్ను వసూళ్ల పర్వం మరింత పుంజుకుంది. దీంతో ఎక్కువ మంది ప్రజలు ఇంటి, ఖాళీ స్థలాల పన్నుల చెల్లింపుకు ఆసక్తి చూపారు. దీంతో మున్సిపల్ అధికారులు పన్ను వసూళ్లలో జిల్లాలో రెండో స్థానంలో నిలిచారు. ఈ మేరకు శుక్రవారం జరిగిన మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి బుర్రా మధుసూదన్ యాదవ్ సైతం మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయాన్ని కొనియాడారు. ప్రణాళికాబద్ధంగా పనిచేసి కనిగిరిని గ్రేడ్ 1 మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు అడుగు వేయాలని, అందుకు తన వంతు పూర్తి సహకారం అందిస్తానని వెల్లడించారు.

ప్రజల సహకారంతోనే జిల్లాలో రెండో స్థానం



పట్టణ ప్రజల, ప్రజాప్రతినిధుల సహకారంతోనే పన్ను వసూళ్లలో మంచి ప్రగతి సాధించాం. 9,414 ఇళ్లకు సంబంధించి రూ 4.46 కోట్లు ఖాళీ స్థలాల, ప్రభుత్వ, ప్రైవేట్ ఇంటి పన్నులను వసూలు చేసి జిల్లాలోనే రెండో స్థానంలో నిలిచాం. ఇప్పటి వరకు అత్యధిక పన్నులు వసూలు చేయడం ఇదే ప్రథమం. ఇంకా పట్టణంలో సుమారు 300 గృహాలకు పైగా కొత్త ఇంటి పన్నులు వేయాల్సి ఉంది. వాటిపై ప్రణాళికబద్ధంగా సచివాలయాల వారీగా దృష్టి పెట్టి చర్యలు తీసుకుంటాం. 2023-2024 ఆర్థిక సంవత్సరానికి సుమారు రూ.3.50 కోట్లు మాత్రమే పన్ను వసూళ్ల డిమాండ్ ఉంటుందని అంచనా.

– డీవీఎస్ నారాయణరావు, కమిషనర్